# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 28 | మే | 2024 | పేజీలు : 4


## పట్టభద్రుల ఉప ఎన్నిక సజావుగా పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 27, ప్రజాజ్యోతి**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి రిసెప్షన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పరిశీలించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ పెట్టెలను పటిష్టమైన బందోబస్తు తో రిసెప్షన్ సెంటర్ కు మిగతా 2 లో..

# పట్టభద్రుల... ఉప ఎన్నిక ప్రశాంతం



- ఉదయం నుంచే బారులుతీరిన పట్టభద్రులు
- పోలింగ్ ప్రక్రియ, కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- భద్రాద్రి జిల్లాలో 70.01 శాతం పోలింగ్
- బందోబస్తుతో నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రశాంతం ముగిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70.01 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరిన పోలింగ్ మాత్రం మందకొడిగా సాగింది. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ రోహిత్ రాజ్ భారీ బందోబస్తు నిర్వహించి ఎన్నికలు సజావు జరిగేందుకు కృషి చేశారు. వివిధ పార్టీల నేతలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించడం జరిగింది. దీంతో ఎమ్మెల్సీ అభ్యర్థుల భవితవ్యం త్వరలో తేలనుంది...

■ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రజాజ్యోతి



2 లో

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

# 492 కేజీల... గంజాయి పట్టివేత..



## ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కొత్తగూడెం, మే 27 ప్రజాజ్యోతి:**

విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం కొత్తగూడెం 3టౌన్ ఎస్సై పురుషోత్తం తన సిబ్బందితో కలిసి ఓల్డ్ డిపో రోడ్డు వద్ద వెహికల్ చెకింగ్ చేయుచుండగా సుమారుగా మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు డీసీఎం వ్యాన్ ఎంహెచ్20ఇఎల్5732 లో క్యాబిన్ వెనుక భాగానికి సమాంతరంగా అనుమానం కలుగకుండా ప్రత్యేకంగా మరొక అరను తయారుచేసి అందులో ప్రభుత్వ నిషేధిత గంజాయి ప్యాకెట్లను అమర్చి రవాణా చేస్తుండగా వారిని పోలీసులు పట్టుకున్నారు. వ్యానులో నిషేధిత గంజాయిని గుర్తించిన అనంతరం బయటకు తీసి తూకం వేయగా 492 కేజీలు ఉన్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రూ. 1,23,00,000/-(ఒక కోటీ ఇరవై మూడు లక్షలు) ఉంటుంది. జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి 3టౌన్ పోలీసులు ఇట్టి గంజాయిని పట్టుకోవడం జరిగిందని 3 టౌన్ సిఐ శివప్రసాద్ వివరాలను వెల్లడించారు. సీలేరు వద్ద పెద్దగొండి 2 లో

# పట్టభద్రుల ఉప ఎన్నిక సజావుగా పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా



(మొదటి పేజీ తరువాయి)

తరలించడం జరిగింది. రిసెప్షన్ సెంటర్ కు తరలించిన బ్యాలెట్ పెట్టెలను, పిఓ డైరీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 55 పోలింగ్ కేంద్రాల్లో శాసనమండలి పట్టభద్రులు ఉప ఎన్నిక నిర్వహించడం జరిగిందని, 28077 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, దీనిలోపురుషులు16206, మహిళలు11871 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో 70.01% పోలింగ్ నమోదు అయ్యిందని తెలిపారు. ఉప ఎన్నిక పోలింగ్ క్రియా ప్రశాంతంగా ముగియటం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నిక నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నిక నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ పుల్లయ్య, ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, కొత్తగూడెం డిప్యూటీ తాసిల్దార్ అంజాద్ పాషా, ఎలక్షన్ సూపరింటెంట్ ధారా ప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 27, ప్రజాజ్యోతి:**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా టేకులపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను(251,252) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించి, అక్కడ ఉన్న ఓటర్లను కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత శాతం పోలింగ్ నమోదు అయింది, ఇంకా ఎంత శాతం నమోదు కావాల్సి ఉన్నది అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి భోజనం మరియు ఇతర సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పోలింగ్ విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పెట్టల రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట టేకులపల్లి తాసిల్దార్ మరియుసంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 492 కేజీల... గంజాయి పట్టివేత..


(మొదటి పేజీ తరువాయి)



గ్రామానికి చెందిన రాజు అను వ్యక్తి వద్ద ఇట్టి గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర,షోలాపూర్ కు చెందిన యోగేష్ అనే వ్యక్తి వద్దకు తీసుకెళ్తుండగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన ఇద్దరు నిందితులకి సోలాపూర్ కి చెందిన యోగేష్ డబ్బులు ఇచ్చి గంజాయిని తీసుకుని రమ్మని చెప్పగా,వీరిరువురు ఇట్టి గంజాయిని వ్యానులో తరలిస్తున్నట్లుగా విచారణలో తేలింది. నిషేధిత గంజాయిని విక్రయించిన రాజు మరియు కొనుగోలు చేయడానికి ప్రయత్నించిన యోగేష్ మరియు రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించడం జరిగిందని తెలియజేశారు. నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న త్రీ టౌన్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని వెంటనే చేయాలి

**టేకులపల్లి, మే 27, ప్రజాజ్యోతి:**




కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యదళ్లపల్లి సత్యం డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం కమిటీ పిలుపు మేరకు సోమవారం టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముందుగా ప్రారంభం కావడంతో రైతాంగం వ్యవసాయ పనులను ప్రారంభించిందని, రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చిన రూ. 2 లక్షల రుణాన్ని ప్రకటించకుండా కాలయాపన చేయడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ నెలలోనే రైతుల రుణాలు మాఫీ చేసి, బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టాలని, నాణ్యమైన విత్తనాలను 75 శాతం సబ్సిడీపై రైతులకు అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉపాధ్యక్షులు హర్ష, ఐఎఫ్టియు నాయకులు జె.సీతారామయ్య, ఎల్. విశ్వనాథం, ఎండి. రాసుద్దిన్, కిరియా, జార్జి, రామ, లక్ష్మణ్, ఈర్య, జాంబు పాల్గొన్నారు.

# మీకు మధుమేహం ఉన్నా.. రోజూ మామిడిపండు తినొచ్చు..

## అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!

ప్రతి ఏడాది ఎండాకాలంతోపాటే మామిడిపండ్ల సీజన్ వస్తది. మామిడిపండు రుచికరంగానే కాక అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, కాపర్, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ బీ6, విటమిన్ కే తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జీర్ణకోశం, చర్మం, కురుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో మామిడిపండులోని పోషకాలు తోడ్పడుతాయి. అంతేగాక బరువును తగ్గిస్తుంది. బీపీని అదుపులో ఉంచుతుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.



అయితే మామిడిపండ్లు రుచిలో చాలా తియ్యగా ఉంటాయి కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇవి మంచివి కావని, రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరిగిపోతాయని చెబుతుంటారు. అయితే కొన్ని చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా మధుమేహులు కూడా హాయిగా మామిడిపండ్లను ఆస్వాదించవచ్చని ప్రముఖ పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. 'మీకు మామిడి పండ్లంటే చాలా ఇష్టమా..? రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని భయపడుతున్నారా..? అయితే ఈ చిన్నపాటి జాగ్రత్తలు మీకు ఎంతో తోడ్పడుతాయి' కొన్ని టిప్స్ ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..

**మితంగా తీసుకోవాలి..**

మీరు మధుమేహులు అయినప్పటికీ రోజుకు ఒకటికి మించకుండా మామిడి పండు తినడంవల్ల ఆరోగ్యానికి వచ్చిన నష్టమేమీ లేదని లవనీత్ బాత్రా తన పోస్టులో పేర్కొన్నారు. ఒక మీడియం సైజు మామిడిపండులో 50 గ్రాముల వరకు కార్బోహైడ్రేట్స్ ఉంటాయని, అలాంటి పండును రోజుకు సగం లేదా ఒకటి తినడంవల్ల వచ్చే నష్టమేమీ లేదని తెలిపారు.

**పోషకాల బ్యాలెన్సింగ్..**

మధుమేహులు మామిడిపండును తీసుకున్నప్పుడు శరీరంలో కార్బోహైడ్రేట్లు, చక్కెరల పరిమాణం బ్యాలన్స్ తప్పకుండా చూసుకోవాలని బాత్రా తెలిపారు. అందుకోసం మామిడిపండును తినడానికి ముందే కొవ్వులు, ఫైబర్లు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే మామిడిపండును ఫైబర్స్, కొవ్వులు లాంటి ఇతర పోషకాలతో కలిపి తీసుకోవడం చాలా ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. అంటే మామిడిపండును తినడానికి ముందు ఒక కప్పు నిమ్మరసంతోపాటు వాల్‌నట్స్, నానబెట్టిన చియా గింజలు లేదా బాదామ్ గింజలు తీసుకోవాలని సూచించారు. ఇలా చేయడంవల్ల మామిడిపండు తిన్నప్పటికీ గ్లూకోజ్ స్థాయిలు పెరగకుండా ఉంటాయని తెలిపారు.

**టైమింగ్ పాటించాలి..**

మధుమేహులు మామిడి పండును ఎప్పుడుపడితే అప్పుడు కాకుండా సరైన టైమ్‌లో మాత్రమే తీసుకోవాలని లవనీత్ బాత్రా సూచించారు. ఏదైనా పనిచేయడానికి ముందు, నడవడానికి ముందు, వ్యాయామం చేయడానికి ముందు మామిడి పండును తీసుకోవాలని తెలిపారు. దాంతో పెరిగిన కార్బోహైడ్రేట్స్ వెంటనే అదుపులోకి వస్తాయని పేర్కొన్నారు.

**సరైన పద్ధతిలో తినాలి..**

డయాబెటిక్స్ మామిడిపండును తినాల్సిన పద్ధతిలో మాత్రమే తినాలని బాత్రా సూచించారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండాలంటే మామిడిపండును జ్యూస్‌ల రూపంలో, మిల్క్ షేక్స్ రూపంలో కాకుండా ఉన్నది ఉన్నట్టుగా తినాలని తెలిపారు. ప్రకృతి ఇచ్చిన పండును ప్రకృతి సిద్ధంగా తినడంవల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

# బూర్గంపాడులో పోలింగ్ ప్రశాంతం







**బూర్గంపహాడ్, మే 27, ప్రజాజ్యోతి**

పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 8గంటల నుంచి ఓటర్లు తమ ఓటు హక్కు కోసం బారులు తీరారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం ఓటర్లు 2078 కాగా, 235 పోలింగ్ బూత్లో పురుషులు 468, స్త్రీలు 298 మంది మొత్తం 766 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, అదే విధంగా 236 పోలింగ్ బూత్లో పురుషులు 386, స్త్రీలు 295 మొత్తం 681 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 1447 మంది తమఓటుహక్కును వినియోగించుకున్నారు. సుమారు 69. 63శాతం మంది తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, తహసీల్దార్ ముజాహిద్లు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎంపిడివో జమలారెడ్డి పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐలు సుమన్, నాగభిక్షంలు బందోబస్తు పర్యవేక్షించారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్నితానై కర్తవ్యాన్ని నిర్వహించిన సొసైటీ చైర్మన్ లేళ్ల



**జూలురుపాడు, మే 27, ప్రజాజ్యోతి**

ఖమ్మం నల్గొండ వరంగల్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన తీన్మార్ మల్లన్న గెలిపించాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి అన్నితనై పోలింగ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని ఆయా గ్రామాల నుండి వచ్చిన గ్రాడ్యుయేషన్ ఓటర్లను కోరుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నితానే ఆయన కర్తవ్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించారు. నమ్మిన సిద్ధాంతం క్రమశిక్షణ పట్టుదల అన్ని కల పోసుకుని కాంగ్రెస్ పార్టీ తన జీవితం జూలురుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి ఎన్నికల్లో దృఢ సంకల్పంతో పని చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన సేవను గుర్తించి అభినందించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కౌన్సిలర్ దంపతులు



**ఇల్లందు, మే 27, ప్రజాజ్యోతి:**

ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం ఇల్లందు మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్లు సంద బిందు– ప్రవీణ్ దంపతులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**బూర్గంపహాడ్, మే 27, ప్రజాజ్యోతి**



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈవిషయంపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వాపురం మండలంలోని పాములపల్లి గ్రామానికి చెందిన కుంజా రాజశేఖర్(24) ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో మోరంపల్లిబంజర్ సెంటర్ సమీపంలోని డివైడర్ను అదుపుతు తప్పి ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. ఈ క్రమంలో అటుగా వస్తున్న లారీ అతనిపై నుంచి దూసుకుకోవడంతో అక్కడికక్కడే రాజశేఖర్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని వివరాలు సేకరించారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

**టేకులపల్లి, మే 27, ప్రజాజ్యోతి:**



ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో భార్య భర్తలు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో జరిగింది. టేకులపల్లి ఎస్సై షేక్ సయ్యద్ రఫూఫ్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామానికి చెందిన పాయం కృష్ణ, భార్య జానకిలు పాల్వంచ నుండి టేకులపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా, లాల్ తండా సమీపన ప్రధాన రహదారిపై ఇల్లందు వైపు నుంచి వస్తున్న కారు ఎదురుగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలైన భార్యాభర్తలను కొత్తగూడెం హాస్పిటల్ కు తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్య లో మృతి చెందారని తెలిపారు. మృతులకు ఒక పాప ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణకై పోరాడుదాం...

**- బత్తుల వెంకటేశ్వర్లు**



**బూర్గంపహాడ్, మే 27, ప్రజాజ్యోతి**

బూర్గంపాడు మండల పరిధిలో మోరంపల్లి బంజర ఊరుపక్కన ఉన్న ఊరచెరువులో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను, పని ప్రాంతాన్ని పర్యటించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉపాధి పని పథకాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులపై కక్షగట్టి ఉపాధిని తొలగించాలని కుట్ర పన్నుతున్నదని అన్నారు. అందుకే కనీసం వంద రోజులు పని కూడా సంవత్సరంలో చూపించే పరిస్థితి లేదు అని, ప్రతి సంవత్సరంఅధికారులు మార్చినెల లోపుగా వందరోజులు పనిచూపించాలి,కానీఅలాజరగడంలేదు. ఫలితంగా కార్మికులు 40 రోజుల లేదా 30 రోజుల పని దినాల్ని ఆ సంవత్సరంలోనష్టపోతున్నారు. ఉపాధి కార్మికులతో సంవత్సరంలోకేవలం 70 లేదా 60 రోజులే పని చూపిస్తున్నారు తక్కిన రోజులు పనిచూపించడంలేదు, దీనివల్ల మిగిలిన పని రోజులు రద్దయితున్నాయి .అధికారులు ముందుగా పని ప్రాంతాన్ని సూచించకపోవడం వల్ల ఇలా జరుగుతుందని అన్నారు. అంతేకాదు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉపాధి కార్మికులకు 12000 ఇస్తామన్నారు, మహిళలకు 2500 నెలకు ఇస్తానన్నారు, 2000 పింఛన్ని 4000 చేస్తానన్నారు, ఇవి అమలు చేయాలని, ఉపాధి పనిలో అవకతవకలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మేడం విజయలక్ష్మి బండారు సోమయ్య రామ్మూర్తి సురేష్ కనక లక్ష్మి సావిత్రి పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

**మణుగూరు రూరల్, మే 27, ప్రజాజ్యోతి:**



సింగరేణి ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా ఎం వి టి సి మేనేజర్ జి నాగేశ్వరరావు ప్రశంసించారు. కాలికి గాయమై ఇబ్బంది పడుతున్న సింగరేణి పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికురాలు చల్లా వెంకట నరసమ్మ కు మణుగూరు సింగరేణి గనుల వృత్తి నైపుణ్యత శిక్షణ కేంద్రం (యం వి టి సి)అధికారులు శిక్షకులు, సిబ్బంది ఆధ్వర్యంలో సోమ వారం నాడు 5100 ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యం చాటు కున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎం వి టి సి మేనేజర్ జి నాగేశ్వరరావు మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులు ఒకవైపు తమ ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూనే మరోవైపు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే కార్యక్రమాల్లో ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిరుస్తున్నారని అభి నందించారు. వెంకట నరసమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎం వి సి అడిషనల్ మేనేజర్ గుగులోత్ లక్ష్మణ్, శిక్షకులు భోగా శంకరయ్య, కీర్తి శ్రీనివాస్, రవిచంద్ర సిబ్బంది ఏ అజయ్, భూక్య స్వరూప, గుగులోత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

**ఇల్లందు, మే 27, ప్రజాజ్యోతి:**



ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల్లో సోమవారం టేకులపల్లిలోని పోలింగ్ బూత్ లో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు వేయాలని సూచించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక


**చర్ల, మే 27, ప్రజాజ్యోతి:**

చర్ల మండల కేంద్రంలో 1122 ఓటర్లు ఉండగా మగ ఓటర్లు 647 మంది, ఆడ ఓటర్లు 475 మొత్తం ఓట్లు ఉన్నాయి . చర్ల మండల కేంద్రంలో వరంగల్, ఖమ్మం , నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో చర్లలో 803 మొత్తం పోలైన ఓట్లు మగ ఓట్లు 460, ఆడవారి ఓట్లు 343 ఓట్లు నమోదు అయిందని పోలింగ్ అధికారి తెలియజేయడం జరిగింది. సుమారుగా చర్ల మండల కేంద్రంలో 71. 6% ఓట్లు నమోదు అయినట్లుగా తెలియజేశారు. మావోయిస్టు ప్రాంతంలో పోలీసు మూడంచెల భద్రతతో చర్ల మండల కేంద్రంలో సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో ఎస్సైలు నర్సారెడ్డి, సూరి ల, ఇబ్బంది సహకారంతో ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా జరగడానికి పోలీసువారి అందించిన సహాయ సహకారాలు మరవలేనిదని ఎన్నికల అధికారి తెలియజేశారు.

# 25 లక్షలా కహానీ బయట పెట్టాలి..

- కారుణ్య హత్య వెనుక కుట్ర చేధించాలి..
- ప్రత్యేక కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపించాలి..
- విద్యార్థి ,కుల సంఘాల అధ్వర్యంలో ఎ ఎస్ పి కి వినతి పత్రం అందజేత



**భద్రాచలం, మే 27, ప్రజా జ్యోతి.**

కారుణ్య మృతిపై సమగ్ర విచారణ జరిపించాలనీ ఋాఖ డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, వీసీనియర్ నాయకులు అలవాల రాజామాదిగ, వ్యవస్థాపక అధ్యక్షులు ముద్ద పిచ్చయ్య. లు మాట్లాడుతూ ......కాలేజీ యాజమా న్యానికి మా కూతురు కారణ్య మరణానికి సంబంధం లేదని ఎందుకు తల్లిదండ్రులు ప్రకటన ఇచ్చారు. కాలేజ్ యాజమాన్యం అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని ఎందుకు ప్రకటన విడుదల చేశారు. కాలేజీ యాజమాన్యం 25 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ఎందుకు ఇచ్చారని వారు అన్నారు. పోలీసు వారు విచారణ చేసి హత్యనా ఆత్మహత్యనా అనేది ప్రజలకి తెలియ జేయాలని వారు కోరారు. విద్యార్థిని ఆత్మహత్య అయినప్పుడు సిసి ఫుటేజ్ లో ఎందుకు కింద పడే విజువల్స్ చూపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని అర్ధరాత్రి టాయిలెట్లో జారీ కింద పడిందని కుటుంబ సభ్యులకి కాలేజీ యాజమాన్యం సమాచారం ఇచ్చారు. రక్తపు మడుగుల్లో విద్యార్థిని కనిపించినప్పుడు కాలేజీ యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఐసీయూలో చికిత్స పొందుతూ విద్యార్థిని కారుణ్య మృతి చెందింది ఈ మృతికి కారకులు ఎవరని పోలీసు వారు విచారణ చేపట్టారు తల్లిదండ్రులు మా కూతురి మరణానికి మారుతి కాలేజీ చైర్మన్ కాంతారావు గారి కుమారుడు హత్య చేశాడని మీడియా సాక్షిగా చెప్పారు. విద్యార్థిని పైనుండి కింద పడిందని ఆత్మహత్య చేసుకుందని చెబుతున్న కాలేజీ యాజమాన్యం విద్యార్థిని పడిపోయిన విజువల్స్ ఎందుకు చూయించడం లేదు రక్తపు మడుగుల్లో ఉన్న విద్యార్థి పడిన ఉన్న వద్దనే రక్తపు మరకలు ఉన్నాయి ఎక్కడి నుంచి పడ్డది రక్తం ఇంకా ఎక్కడైనా ఉన్నదా అనే కోణంలో పోలీసు వారు విచారణ చేయాలని ఆయన కోరారు. ఇది ముమ్మాటికి హత్య అని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కాలేజీ యాజమాన్యంపై దాడి చేశారు దాడి చేసిన తర్వాత ఎందుకు ఒకేసారి మా కూతురికి మరణానికి కాలేజీకి సంబంధం లేదని చెప్పారు అనేది పలు అనుమానాలకు దారితీస్తుందని వారు అన్నారు. ఈవిషయాలన్నిటిపై పోలీసు వారు విచారణ చేసి మారుతి కాలేజీలో ఆ రాత్రి ఏం జరిగిందనేది విద్యార్థులకు ప్రజలకి చెప్పాల్సిందిగా పోలీస్ వారిని వారు ఆయన కోరారు.. కుటుంబ సభ్యులు ప్రజా సంఘాలన్నీ సంపాదించినప్పుడు మీడియా సాక్షిగా మాట్లాడినప్పుడు మాత్రమే ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సంఘాలుగా పోరాటం నిర్వహించామని వారు అన్నారు. అది కాలేజీ యాజమాన్యం కావాలనే ప్రచారం చేస్తున్నామని ప్రెస్ నోట్ ఇవ్వడం. ఆశస్పదంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారుకారుణ్య అనుమానాస్పద మృతి పై రేపు అనగా 29 -5 -2024 న విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, గిరిజన సంఘాలు, బీసీ సంఘాలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల తిరుపతి మాదిగ, కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, మేడ్చెర్ల లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రపక్షాల అభ్యర్థి మల్లన్న గెలుపు ఖాయం

**-ఎమ్మెల్యే కూనంనేని**



**ప్రజాజ్యోతి మే27, కొత్తగూడెం**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సోమవారం జరిగిన ఉప ఎన్నికలో మిత్రపక్షాల అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం ఖాయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు , సిపిఐ జిల్లాకార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. నియోజక పరిధిలోని చుంచుపల్లి మండలం బాబు క్యాంపు 271 బూతులో కూనంనేని ఓటు హక్కు వినియోగించుకోగా సాబీర్ పాషా పట్టణంలోని సింగరేణి మహిళా కళాశాల 277 బూతులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాజా మాజీ ప్రభుత్వ అభ్యర్థి డబ్బు పంపిణీతో గ్రాడ్యుయేట్లను ప్రలోభాలకు గురిచేసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరేళ్ళ పదవిని కట్టబెడితే రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమైన బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అభ్యర్థిని ఎందుకు బరిలో నిలిపిందో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరించే పరిస్థితిలో లేరని, రెండు కోట్ల ఉద్యోగాల హామీతో గద్దెనెక్కి కోటి ఉద్యోగాలు రద్దు చేసిన ఆ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూ, అవినీతి పాలనను ఎండగడుతున్న మిత్రపక్షాల అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని, మల్లన్న వైపే పట్టభద్రులు అనుకూలంగా ఉన్నారని స్పష్టం చేశారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న సింగరేణి ఉద్యోగులు



**ఇల్లందు, మే 27, ప్రజాజ్యోతి:**

ఖమ్మం- వరంగల్- నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం సింగరేణి ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ అజ్మీర కిషోర్, క్లర్కులు మోహిన్ పాషా, శ్రీనివాసరెడ్డి, రవి, దరియా సింగ్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు.

# దంపతుల మృతికి ఎమ్మెల్యే నివాళి



**టేకులపల్లి, మే 27, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెం - టేకులపల్లి ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని సంపత్ నగర్ గ్రామానికి చెందిన పాయం కృష్ణ-జానకీ దంపతులు మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య హుటాహుటిన కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని పార్థివ దేహాలను సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు







**భద్రాచలం, మే 27, ప్రజా జ్యోతి**

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శ్రీ భద్ర గ్రాండ్ హెూటల్, శ్రీ గౌతమి స్పైస్ హెూటల్ , శ్రీ రాఘవేంద్ర టిఫిన్ అండ్ మీల్స్ హెూటల్ పై ఫుడ్ సేఫ్టీ బృందాలు, వి జ్యోతిర్మయి జోనల్ అధికారిణి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా శ్రీ భద్ర హెూటల్ నందు రిఫ్రిజిరేటర్ లో ఉంచిన 88 లీటర్స్ ఐస్ క్రీం ఫంగస్ మరియు పురుగులతో దుర్వాసన రావడంతో జోనల్ ఫుడ్ సేఫ్టీ అధికారిణి జ్యోతిర్మయి హెూటల్ యాజమాన్యం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలవకూడదని 36 వేల విలువచేసే బూజు మరియు పురుగులు పట్టిన ఐస్ క్రీమ్ని ధ్వంసం చేసి నోటీసులు జారీ చేయడం జరిగింది. క్యాన్సర్ కారకాలైన కృత్రిమ హానికరమైన రంగులను బిర్యానీ మరియు తదితర ఆహార పదార్థాలలో కలిపి, అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేసి అమ్ముతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సదరు హెూటల్ యాజమాన్యంకు FSSA చట్టానికి సంబంధించిన నోటీసులను జారీ చేసి, సుమారు 10 కేజీల రంగు కలిపిన బిర్యానిని ధ్వంసం చేసి గ్రామపంచాయతీ కార్యాలయం వారిచే పదివేల రూపాయల జరిమానా విధించి రెక్టిఫికేషన్ కోసం హెూటల్ మూసి వేయడం జరిగింది. ఇంకొక హెూటల్ గౌతమి స్పైసెస్ నందు మొత్తం దుమ్ము ధూళితో కూడి, ఈగలు, పురుగులతో అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తూ, హానికరమైన రంగులను ఆహార పదార్థాలు వినియోగిస్తున్నందున, పెస్ట్ కంట్రోల్ చేయకుండా, ఆహార పదార్థాలు తయారు చేస్తున్న చోట డ్రైనేజ్ వాటర్, మరియు చెత్త, ఈగలు ఉండడంతో మరియు నిలువ చేసిన ఆహార పదార్థాలు రిఫ్రిజిరేటలో గమనించడంతో అవన్నీ ధ్వంసం చే ఆ యాజమాన్యానికి FSSA చట్టపరమైన నోటీసులు జారీ చేసి గ్రామపంచాయతీ భద్రాచలం వారిచే 25 వేల రూపాయల జరిమానా విధించి నిర్ణీత గడువులో రెక్టిఫై చేయించుకోకపోతే హెూటల్ శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించడం జరిగింది. రాఘవేంద్ర టిఫిన్స్ అండ్ మీల్స్ హెూటల్లో అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తూ, పాలలో మరియు ఇడ్లీ పిండిలో చచ్చిపోయిన ఈగలు, వండిన వంకాయ టమాట కూరలో బిల్డింగ్ కప్పు నుండి బూజు, మట్టి వ్యర్థ పదార్థాలు రాలిపడి ప్రజలకు అమ్ముతున్నందున, మరియు లైసెన్స్ డిస్ప్లే చేయకుండా ఉండడం వల్ల, సబ్బులు డిటర్జెంట్స్ మరియు కెమికల్స్ ఉండే ప్రదేశంలో పల్లీలు, ఇడ్లీ పచ్చడి లాంటివి పెట్టి కల్తీ కి పాల్పడుతుండడం వలన వాళ్లకు మూడు రకాల నోటీసులు జారీ చేసి 5000 రూపాయల పెనాల్టీ విధించడం జరిగింది. ప్రజలకు అమ్మే ఆహారం సుచిగా శుభ్రంగా సురక్షితంగా ఉండాలని, లాభార్జన కోసం ధనార్జన కోసం ఎటువంటి కల్తీలకు పాల్పడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే క్రిమినల్ కేసులు అవసరమైతే కేసు తీవ్రతను బట్టి జైలుకు పంపించడం జరుగుతుంది అని స్పెషల్ డ్రైవ్ జోనల్ అధికారిని జ్యోతిర్మయి తెలపడం జరిగింది.

ఈ స్పెషల్ డ్రైవ్ దాడులలో భద్రాద్రి కొత్తగూడెం ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆర్ కిరణ్ కుమార్, యాదాద్రి, నల్గొండ ఫుడ్ ఇన్స్పెక్టర్ పి స్వాతి, వనపర్తి, గద్వాల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ, భద్రాచలం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ కృష్ణ అర్జున్ రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.